క్లుప్తంగా

నేడు మండల సమావేశం

వెల్దండ: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ విజయ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలియజేశారు.

20న దివ్యాంగుల సమావేశం

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 20న నిర్వహించనున్న దివ్యాంగుల జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బాలీశ్వర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సమావేశంలో దివ్యాంగుల సమస్యలు చర్చించి పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి దాతల నుంచి సహకారం ఉందని, దాతల సహకారంతోనే నిర్వహణ జరుగుతోందని ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్ తెలిపారు. సోమవారం అచ్చంపేట మండలం పల్కపల్లికి చెందిన సూరం రవీందర్‌రెడ్డి, కిష్టమ్మ కుటుంబ సభ్యులు సంతోష్‌రెడ్డి, స్వాతి ఆలయంలో పూజలు చేశారు. నిత్యాన్నదానానికి రూ.31,116లను ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌కు అందజేశారు.

ఎంపీడీఓకు వినతి

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్‌కు చెందిన వాటర్‌మెన్ ఆంజనేయులుపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ పవన్‌కుమార్‌ను గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు రాములు కోరారు. బత్తుల వెంకటేష్, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆధ్యాత్మిక శిక్షణ

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండ పేట హరిహర జ్ఞాన సరస్వతీ దేవాలయంలో 20 రోజులుగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక శిక్షణ కార్యక్రమాలు సోమవారం ముగిశాయి. విద్యార్థులకు ఆధ్యాత్మిక గురువులతో నిత్యం భగవద్గీత, హనుమాన్ చాలీసా పారాయణం శిక్షణ ఇచ్చారు. అందులో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. భుమానందా స్వాములు, మహేశ్వర్, ప్రకాష్ పాల్గొన్నారు.

సమ్మేళనం విజయవంతం చేయాలి

కోడేరు: మండల కేంద్రంలో ఈ నెల 18న మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమానికి సింగిల్‌విండో చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నాగర్‌కర్నూల్ రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఆర్ శ్రీనివాసులు, రామయ్య, మహేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



చారకొండ: గర్భిణులకు పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి మంజుభార్గవి అన్నారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు సోమవారం అందజేశారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ శేఖర్ రెడ్డి, ఎన్‌డివి చారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన విశ్వకర్మలు

కల్వకుర్తి రూరల్/తాడూరు: ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్‌సభకు జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, లింగాల, తెలకపల్లి, కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన విశ్వకర్మలు హైదరాబాద్‌లోని సభకు తరలివెళ్లారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విశ్వకర్మలు కల్వకుర్తికి చేరుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్ చారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెద్దకొత్తపల్లి: చంద్రకల్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ నాగన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసేందుకే పెద్దకొత్తపల్లి సింగిల్‌విండో ద్వారా 10 కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. వెంకటేశ్వర్‌రావు, బాల్‌నర్సింహ, చిన్నయ్య పాల్గొన్నారు.

భక్తిభావంతో మెలగాలి

కల్వకుర్తి రూరల్: సమాజంలోని ప్రతిఒక్కరూ భక్తి భావంతో మెలగాలని ఐక్యత ఫౌడేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని జీడిపల్లిలో నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలతో మాట్లాడారు. ప్రజాసేవ కోసం నిరంతరం పని చేస్తానన్నారు.

లక్ష్మీనరసింహస్వామి పూజలు

కల్వకుర్తి మండలంలోని కురుమిద్దెలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. మూడు రోజుల పాటు పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం గోపూజ, నవగ్రహ పూజ, వరుణ కలశ స్థాపన పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాల్లో ఎమ్మెల్యే

కల్వకుర్తి మండలంలోని జీడిపల్లిలో నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ దైవ చింతనతో, భక్తిశ్రద్ధలతో మెలగాలని సూచించారు. మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, కల్పనాకృష్ణయ్య, భూపతిరెడ్డి, రాకేశ్, ఖాజ తదితరులు పాల్గొన్నారు.



కురుమిద్దెలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా పూజలు

కల్వకుర్తి: పట్టణంలోని భీమేశ్వర శివాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గోపూజ నిర్వహించిన అనంతరం హోమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఎద్మసత్యం దంపతులు, ఆయల కమిటీ సభ్యులు పూజలో పాల్గొన్నారు.

రాకొండలో బోనాలు

తెలకపల్లి: మండల పరిధిలోని రాకొండలో బోనాలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. బొడ్రాయి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన అనంతరం గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనాలు తీసుకెళ్లారు.



రాకొండలో బోనాలతో వెళ్తున్న మహిళలు

పాఠశాలల అభివృద్ధికి కృషి

అచ్చంపేట: తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని, పాఠశాలల అభివృద్ధికి 'మన ఊరు–మన బడి' కార్యక్రమం తీసుకొచ్చిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో 'మన ఊరు– మన బడి' కింద మంజూరైన టంగాపూర్ యూపీఎస్, బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పథకం కింద నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. గురుకులాలు, కళాశాలలు, పాఠశాలలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఏయూపీఎస్ పాఠశాలలో నాలుగు గదులు, వివిధ పనుల కోసం రూ.85 లక్షలు, బాలికల ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్, ప్రహరీ నిర్మాణం, నీటి వసతి ఇతర సదుపాయాలకు రూ.95 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. రైతు బంధు జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, మార్కెట్ చైర్మన్ బలుస అరుణ శ్రీనివాసులు, జెడ్పీటీసీ మంత్యా నాయక్, ఎంఈఓ రామారావు పాల్గొన్నారు.



గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న గువ్వల

ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని వలపట్ల కాలనీ రహదారిలో రూ.65 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా మారుతినగర్‌లో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. రైతుబంధు జిల్లా అధ్యక్షుడు పి.మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, మంత్యానాయక్ పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సు డ్రైవర్ల నిరసన

కల్వకుర్తి టౌన్: ఆర్టీసీలో ప్రైవేటు బస్సు డ్రైవర్లు సోమవారం ఉదయాన్నే మెరుపు నిరసనకు దిగారు. డిపో పరిధిలోని అన్ని అద్దె బస్సు డ్రైవర్లు మెరుపు నిరసన చేయటంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిరసన చేస్తున్న వారితో స్థానిక అధికారులు చర్చలు జరపకుండా, ఉన్నతాధికారులు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన డిప్యూటీ ఆర్‌ఎంసత్యనారాయణ కల్వకుర్తికి చేరుకుని డ్రైవర్లతో పాటుగా, ప్రైవేటు బస్సుల యజమానులతో మాట్లాడారు. దాదాపు రెండు గంటల పాటు చర్చలు జరిపిన డ్రైవర్లు నిరసనను కొనసాగిస్తామని తెలియజేశారు. డిపోలోని అధికారులు చాలా ఇబ్బందులు పెడుతున్నారని, 141 ప్రకారం సర్వీసులు నడపలేక, అధికారుల ఒత్తిడి తట్టుకోలేకనే నిరసన చేస్తున్నామని డిప్యూటీ ఆర్‌ఎంకు డ్రైవర్లు తెలియజేశారు. డిపో అధికారులు బిల్లులు చేయలేకపోతుండటంతో మాకు జీతాలు సకాలంలో అందటం లేదని వివరించారు. ఇప్పటివరకు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని నా దృష్టికి రాలేదని, వెంటనే అధికారులతో చర్చించి తగు న్యాయం చేస్తానని డిప్యూటీ ఆర్‌ఎం హామీ ఇవ్వటంతో నిరసన విరమిస్తామని డ్రైవర్లు తెలియజేశారు. మధ్యాహ్నం తర్వాత బస్సులను నడిపారు.



నిరసన చేస్తున్న అద్దెబస్సుల డ్రైవర్లు

వేధింపులపై ఫిర్యాదు

కల్వకుర్తి డిపో పరిధిలో అద్దె బస్సులను నడుపుతున్న డ్రైవర్లు డిప్యూటీ ఆర్‌ఎం సత్యనారాయణకు వారి సమస్యలు, అధికారులు పెడుతున్న ఇబ్బందులపై వినతితో ఫిర్యాదు చేశారు. డిపో మేనేజర్ శ్రీకాంత్, ఎంఎఫ్ సురేందర్, ఏడీసీ లింగం, ఇతర డిపో ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'లో సమస్యలు పరిష్కరించుకోవాలి

వెల్దండ: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకొని పరిష్కరించుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారి పత్యానాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వారు మాట్లాడారు. ప్రజలు సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం ప్రజావాణి నిర్వహిస్తుందన్నారు. వేసవిలో తాగునీరు తదితర సమస్యలను ప్రజలు పరిష్కరించుకోవాలన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, మంజుల ఉన్నారు.

ప్రజావాణికి దరఖాస్తులు నిల్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు రాలేవని తహసీల్దార్ దామోదర్ తెలియజేశారు. మండల ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఊర్కొండ: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు అందలేదని తహసీల్దార్ జాకీర్‌అలి తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించి వారి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ జాకీర్ పాష, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

సారా అమ్మితే చర్యలు

అచ్చంపేట రూరల్: సారాను తయారు చేసినా, అమ్మినా చర్యలు తప్పవని అచ్చంపేట ఎక్సైజ్ ఎస్ఐలు బాల్‌రాజు, సతీష్ హెచ్చరించారు. సోమవారం ఉదయం పట్టణ శివారులో తనిఖీ నిర్వహిస్తుండగా బల్మూర్ మండలం గోపాల్‌నగర్ తండాకు చెందిన బిచ్య 12.5 లీటర్ల సారాను బైక్‌పై తరలిస్తుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేశారు. అచ్చంపేట తహసీల్దార్ కృష్ణయ్య ఎదుట బైండోవర్ చేశారు. నల్లబెల్లం, సారాను తయారు చేస్తే పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

లింగాల: సమాజంలో వినూత్న రీతిలో మోసం చేసేందుకు కేటుగాళ్లు రంగంలోకి దిగుతున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాగాళ్ల చేతిలో అమాయకులే గాక తెలిసివారు కూడా మోసాలకు గురవుతున్నారని అన్నారు. సెల్‌ఫోన్లలో గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంక్ అధికారులమంటూ ఫోన్ చేస్తే బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఇవ్వకూడదని సూచించారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌సీ వెంకటేష్, కానిస్టేబుళ్లు మోతిలాల్, నాను తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యం



అల్లాపూర్‌లో రైతువేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తాడూరు: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధే చేయడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు అల్లాపూర్, పాల్మూర్, మేడిపూరు, ఆకునెల్లికుదురు, అంతారంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దూరదృష్టితో పల్లెప్రగతి కార్యక్రమం చేపట్టి గ్రామాల రూపురేఖలు మార్చారని, అల్లాపూర్‌లో రూ.5.54కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మేడిపూర్ నుంచి అల్లాపూర్‌కు రూ.2.85 కోట్లతో మూడు కిలోమీటర్ల కొత్త బీటీ రోడ్డు మంజూరు అయ్యిందన్నారు. ప్రజల్లో ప్రేమ, అభిమానం, ఆప్యాయత పొందినవారు నిజమైన ఐశ్వర్యవంతుడన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగయ్య, నిరంజన్, ప్రమీలమ్మ, యాదమ్మ, జయమ్మ, కృష్ణవేణి, ఎంపీటీసీలు సుజాత, శివలీల, ఎంపీపీ శ్రీదేవితోపాటు రమేష్, తిరుపతిరె తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

కొల్లాపూర్: ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు సూచించారు. సమృద్ధ భారతి రాష్ట్ర ట్రస్టు, కేవైఎఫ్ ఆధ్వర్యంలో ఎస్‌ఎస్‌సీ పూర్తిచేసిన విద్యార్థులకు నిర్వహించిన పాలిసెట్ శిక్షణ శిబిరం ముగిసింది. ముగింపు సందర్భంగా విద్యార్థులకు గ్రాండ్‌టెస్టు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్‌గౌడ్, చంద్రశేఖర్‌రావు, సాయికృష్ణగౌడ్, సత్యనారాయణ గౌడ్, కాశీపురం మహేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు పాద పూజ

వెల్దండ: మండల కేంద్రంలోని తక్షశీల ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం వేసవి శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా అమ్మపాద పూజ కార్యక్రమం నిర్వహించారు. వేసవి శిక్షణలో భాగంగా శృతిలయ కల్చర్ అకాడమీ, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. సోమవారంతో శిక్షణ పూర్తికావడంతో విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వందేమాతర వ్యవస్థాపకులు రవీందర్‌రావు, చిత్త రంజన్ దాస్, ఆచార్య రమేష్ గురూజీ, రామన్న, రమేష్, వజ్రలింగం, సంతోష్ తదితరులు ఉన్నారు.



పాదపూజ నిర్వహిస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

కందనూలు: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి ఆరోపించారు. సోమవారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను కలిసి వినతి అందజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతుల నుంచి ధాన్యాన్ని తీసుకుంటున్నారని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అమలు చేయాలని కోరారు. రంగస్వామి, కోటయ్య, నారాయణ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు చెల్లించాలని ధర్నా

కోడేరు: పెండింగ్‌లోని ఉపాధిహామీ కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహ ఆధ్వర్యంలో కూలీలతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతేడాది చేసిన ఉపాధిహామీ పనులకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని, తక్షణమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో తాగునీటి వసతి కల్పించాలని, నీడ కోసం టెంట్లు ఇవ్వాలన్నారు. అనంతరం ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్‌కు వినతి అందజేశారు. నాగేష్, స్వామి, సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓకు వినతి అందజేస్తున్న నర్సింహ

అనర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు



ఏఓకు వినతి అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అచ్చంపేట: డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఇళ్ల కేటాయింపులో సరైన పద్ధతి పాటించడంలేదని, అధికారులపై చర్యలు తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ.గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.రామనాథం డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ వారు చెప్పిన వారికి మాత్రమే ఇళ్లు వచ్చాయని ఆరోపించారు. అనంతరం ఆర్డీఓ ఏఓ రాములకు వినతి అందజేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ వై.శ్రీనివాసులు, కాశన్న యాదవ్, మహబుబ్ అలీ, సర్పంచ్ లచ్చునాయక్, కృష్ణారెడ్డి, సుశీల, సంతోష్ పాల్గొన్నారు.

ఎస్ఐపై ఫిర్యాదు

కల్వకుర్తి రూరల్: సోషల్ మీడియా వాట్సాప్ స్టేటస్‌లో పోస్ట్ పెట్టాడని ఈ నెల 10న బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీనరసింహను ఎస్ఐ రమేశ్, కానిస్టేబుల్ హరికృష్ణలు స్టేషన్‌కు పిలిపించి కులం పేరుతో దుర్భాషలాడారని వారిద్దరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మన్ అరుణ్ హల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని నాగర్‌కర్నూల్ ఎస్పీ మనోహర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోపోవడంతో ఇక్కడికి వచ్చినట్లు బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శి శివుడు తెలియజేశారు. ఎంఐఎం నాయకులు ఫిర్యాదు చేశారని లక్ష్మీనరసింహను ఇష్టం వచ్చినట్లు కొట్టారన్నారు. క్రాంతికిరణ్, రాఘవేందర్ గౌడ్, దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

'వ్యవసాయానికి ఉపాధి పథకం అనుసంధానం'



అప్పాయపల్లిలో మాట్లాడుతున్న వంశీకృష్ణ

లింగాల: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ కూలీలకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అప్పాయపల్లిలో సోమవారం 'హాథ్ సే హాథ్ జోడో అభియాన్' యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వార్డులో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ మొదటి నుంచి పేదల కష్టాలు తెలిసిన పార్టీ అని అన్నారు. పార్టీ నాయకులు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రాథోడ్, బుడ్డయ్య, కొండల్‌రావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఆందోళన

కల్వకుర్తి రూరల్: డబుల్‌బెడ్రూం ఇళ్ల కేటాయింపుల్లో అర్హులైన తమకు అన్యాయం చేసి, అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఆరోపిస్తూ.. ఇందిరానగర్ కాలనీకి చెందిన మహిళలు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 11 గంటల నుంచి 3 గంటల వరకు మండుటెండల్లో ధర్నా నిర్వహించారు. 30 సంవత్సరాలుగా కాలనీలో నివాసం ఉంటున్నా తమకు సొంత ఇల్లు లేదన్నారు. తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌తో పాటు తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందించామన్నారు. పోలీసులు మహిళలకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు.



మహిళలతో మాట్లాడుతున్న పోలీసులు

పారిశుద్ధ్య పనులపై శ్రద్ధ అవసరం

చారకొండ: పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరిన తక్షణం ఎంపీడీఓ జయసుధ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో తక్షణమే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో హరితహారంలో భాగంగా రోడ్లకు ఇరువైపుల మొక్కలు లేని చోట గుర్తించి మొక్కలు నాటాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేష్ అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులు



కోడేరులో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్

కోడేరు: మండలంలోని వివిధ గ్రామాల్లోని 17 మంది పంచాయతీ కార్యదర్శులు సోమవారం విధుల్లో చేరినట్లు ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించి సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడలపై అవగాహన కల్పించారు.

చారకొండ: కొన్ని రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టడంతో గ్రామాల్లో కార్యదర్శులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం వారిని వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు ఇవ్వడంతో మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 16 మంది సోమవారం విధుల్లో చేరుతున్నామని ఎంపీడీఓకు వినతి అందించి, సమావేశమయ్యారు.

వెల్దండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 25 మంది పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారు. వారితో ఎంపీడీఓ శ్రీనివాసులు సమావేశమయ్యారు. కార్యదర్శుల మండల అధ్యక్షుడు ఫయాజ్, నాయకులు సురేందర్‌రెడ్డి, మురారి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశం విజయవంతం చేయండి

కందనూలు: హైదరాబాద్‌లోని నాగోల్ శుభం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీజేపీ యువ మోర్చా జిల్లా ఇన్‌చార్జ్ కరణ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సన్నాహక సమావేశానికి జిల్లాలోని అన్ని బీసీ వర్గాలను కలుపుతూ సమావేశం కావాలని అధిష్టానం కసరత్తు మొదలు పెట్టిందన్నారు. ఇందుకు కోసం ప్రతి మండల పరిధిలోని బీసీ వర్గాల పెద్ద సంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలని కోరారు. నిరంజన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

క్రీడలు సమర్థవంతంగా నిర్వహించాలి

అమ్రాబాద్: ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీపీ శ్రీనివాసులు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పీఈడీ, పీఈటీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం ఎనిమిది గంటలకు క్రీడలు ప్రారంభించనున్నట్లు చెప్పారు.

19 నుంచి క్రీడా పోటీలు

ఊర్కొండ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈ నెల 19 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రభాకర్ తెలిపారు. ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ జాకీర్ అలీ, ఎస్ఐ నరేష్, పీఈటీ యాదయ్య గౌడ్ సోమవారం సమావేశం నిర్వహించి పలు అంశాలు చర్చించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పోటీలకు 15 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాలు ఉన్న ప్రతిఒక్కరూ అర్హులని తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న వారు 19న ఉదయం 8.30 నుంచి పీఈటీ యాదయ్య గౌడ్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

మొదటి రోజు ఖోఖో, వాలీబాల్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం యువతీ యువకుల కోసం క్రీడల్లో స్ఫూర్తిని తీసుకురావడానికి ఏర్పాటు చేసిన సీఎం కప్పును సోమవారం పెంట్లవెల్లిలో ప్రారంభించారు. అందులో భాగంగా తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ రామయ్య క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మొదటి రోజు ఖోఖో, వాలీబాల్ టీంలు రావడంతో ప్రారంభించామని ఎంపీడీఓ రామయ్య తెలియజేశారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 17, 18న సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలియజేశారు. పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



పెంట్లవెల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు

విజయవంతం చేయాలి

వెల్దండ: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీపీ విజయ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో, 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.

తెలకపల్లి: మండల స్థాయి క్రీడా పోటీలను 17న నిర్వహించనున్నట్లు ఎంపీపీ కొమ్ము మధు తెలియజేశారు. సోమవారం మండల కాంప్లెక్స్ మీటింగ్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లింగాల: మండల స్థాయి క్రీడలు విజయవంతం చేయాలని ఎంపీడీఓ గీతాంజలి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో క్రీడల నిర్వహణపై సంబంధిత అధికారులు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. సమాచారం కోసం 9490147226 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. మునిరొద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాడూరు: ఐదు రోజుల పాటు మండల కేంద్రంలో నిర్వహించే సీఎం కప్పు క్రీడా పోటీలు విజయవంతం చేయాలని ఎంపీపీ శ్రీదేవి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పోటీల్లో పాల్గొనే వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.